# పురాణ కథలు



ప్రయాగ రామకృష్ణ

# పురాణకథలు



ప్రయాగ రామకృష్ణ

# పురాణకథలు

ప్రయాగ రామకృష్ణ

మొదటి ముద్రణ : డిసెంబర్, 2014

ప్రతులు : 1000

కాపీరైట్: సర్వహక్కులు రచయితవి.

వెల : ₹ 150

$ 12

ముఖచిత్రం : బాపు

పేజ్ లేఅవుట్ : షకీల్ అహ్మద్

పుస్తకాలు లభించు స్థలము:

**ప్రయాగ రామకృష్ణ**

30–265/25/9/3,

వెంకటేశ్వర నగర్, ఎక్స్‌టెన్షన్ 2,

ఆర్.కె.పురం పోస్టు, సికింద్రాబాద్–56.

ఫోన్: 9849990107

మరియు

**విశాలాంధ్ర, నవోదయ, తెలుగువెలుగు, సాహిత్యనికేతన్**

**మరియు అన్ని ప్రముఖ పుస్తక విక్రయకేంద్రాలు**

ముద్రణ : కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్,

విద్యానగర్, హైదరాబాద్ – 44

ఫోన్: 040–27618261

# ఇదీ వరుస....


| | | |
|---|---|---|
| 1. | గురుదక్షిణ | 1 |
| 2. | పురంజయుని విజయం | 5 |
| 3. | కార్తీకమాస మాహాత్మ్యం | 9 |
| 4. | కరంధముడు | 12 |
| 5. | వృత్రాసురుడు | 16 |
| 6. | గర్వభంగం | 21 |
| 7. | చ్యవనుడు | 24 |
| 8. | ధ్రువుడు | 28 |
| 9. | సత్యతపుడు | 32 |
| 10. | ధుంధువు | 35 |
| 11. | అంగారకుడు | 38 |
| 12. | ఇల | 41 |
| 13. | సూర్యుడు | 44 |
| 14. | నరనారాయణులు | 48 |
| 15. | వరాహావతారం | 50 |
| 16. | మురాసురుడు | 53 |
| 17. | పృథ్వి | 57 |
| 18. | అంధకుడు | 61 |
| 19. | మధుకైటభులు | 65 |
| 20. | కువలయాశ్వుడు | 69 |
| 21. | శుక్రుడు | 72 |
| 22. | అనాయాస విద్య | 75 |
| 23. | విష్ణుదాసు | 79 |
| 24. | పులిముఖం గంధర్వుడు | 83 |
| 25. | తామసఫలం | 87 |
| 26. | గజేంద్ర మోక్షం | 92 |
| 27. | భక్త వాత్సల్యం | 96 |
| 28. | మహిషాసుర వధ | 100 |
| 29. | త్రికళ | 103 |
| 30. | ప్రద్యుమ్నుడు | 106 |

| | | |
|---|---|---|
| 31. | ముని చూపు సోకిన ఇలబిల | 109 |
| 32. | ధాన్యమాలిని | 112 |
| 33. | ప్రతిఫలం | 116 |
| 34. | కండు మహర్షి | 119 |
| 35. | భృగువు | 123 |
| 36. | భాగీరథి | 126 |
| 37. | శంకర క్రీడ | 130 |
| 38. | మాయాశివుడు | 133 |
| 39. | వీరభద్రుడు | 139 |
| 40. | దక్షుని పునర్జన్మ | 142 |
| 41. | యమున | 14 |
| 42. | పిప్పలాదుడు | 149 |
| 43. | తులసి | 152 |
| 44. | అశ్వత్థ వృక్షం | 156 |
| 45. | పుణ్యవ్రతం | 159 |
| 46. | మహాశివరాత్రి | 163 |
| 47. | మహాశివరాత్రి మహిమ | 166 |
| 48. | అద్భుత లింగం | 170 |
| 49. | నారదుడి కోతిముఖం | 173 |
| 50. | కాలనేమి | 175 |
| 51. | బలిచక్రవర్తి | 178 |
| 52. | బాణాసురుడు | 182 |
| 53. | సీమంతిని | 185 |
| 54. | సుమేధుడు – సోమవంతుడు | 188 |
| 55. | ససేమిరా | 191 |
| 56. | అరుంధతి | 194 |
| 57. | భరతుడు | 197 |
| 58. | నైమిశారణ్యం | 200 |
| 59. | కిరాత తపస్వి | 203 |
| 60. | కాకి కథ | 207 |

**శ్రీ విద్యానృసింహభారతీస్వామి**

పీఠాధిపతులు
శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య
పుష్పగిరి మహాసంస్థానం
పుష్పగిరి, వల్లూరు మండలం, కడప

# ఆశీఃపూర్వక శ్రీముఖము

భరతవర్షం, అందునా భరతఖండం నీతినియమాలకు, ధర్మబద్ధమైన జీవన విధానానికి ఆలవాలమైంది. దార్శనికులైన మన ఋషులు సమాజ శ్రేయోభివృద్ధికి ఎంతో ఉపయుక్తమైన నీతి కథలను వివిధ పురాణేతిహాసాలలో నిక్షిప్తం చేసి మనకు మార్గదర్శనం చేశారు. ధర్మేచ, అర్థేచ, మోక్షేచ, భరతవర్షభ – యదిహాస్తి తదాన్యత్ర యాన్నే హాస్తి తతత్ – క్వచిత్ అని మహాభారతాన్ని శ్లాఘించారు. పురాణేతిహాసాలలో ఎన్నో నీతికథలు, ధర్మాలు అభివర్ణించారు.

అయితే వీటన్నింటినీ చదవడానికి ఎంతో కాలాన్ని వెచ్చించవలసి ఉంటుంది. అందువల్ల శ్రీ ప్రయాగ రామకృష్ణ వివిధ పురాణాలు, ఇతిహాసాలలో నిక్షిప్తమైన ఆణిముత్యాల వంటి ఎన్నో కథలను ఏర్చి కూర్చి, అందమైన కథామణిహారాన్ని తెలుగు ప్రజలకు ఈ పుస్తకం ద్వారా అందించడం ఎంతో శ్లాఘనీయం. సమాజ శ్రేయస్సు పట్ల ఆయనకు గల నిబద్ధతకు నిదర్శనం.

శ్రీ రామకృష్ణ ప్రజోపయోగ్యమైన ఇటువంటి కథాసరిత్సాగరాలు మరిన్ని తెలుగుజాతికి అందించాలని ఆకాంక్షిస్తున్నాము. ఆయన కృషిని అభినందిస్తున్నాము.

శ్రీ రామకృష్ణకు శ్రీ శారదా చంద్రమౌళీశ్వరుల అనుగ్రహం కలగాలని ఆశీర్వదిస్తున్నాము.

శుభం భవత్
ఇతి నారాయణ స్మృతయః

# ముందుమాట

**సర్గశ్చ ప్రతి సర్గశ్చ / వంశో మన్వంత రాణిచ**
**వంశానుచరితం చేతి / పురాణం పంచలక్షణమ్**

సృష్టి, లయ, రుషుల వంశాలు, రాజవంశాలు, ప్రపంచాన్ని పాలించటానికి ఆదేశింపబడిన మనువులు లేదా దైవీప్రభువులు ఎవరు అనే విషయాలను పురాణాలు వివరిస్తాయి. పురా శబ్దానికి ప్రాచీనమని అర్థం. పూర్వకాలంలో జరిగిన సంఘటనలను కొత్తపద్ధతిలో చెప్పేది పురాణం. పురా అనతి – చాలా కాలంగా మన్నుతూ వచ్చేది, పురా అపి నవం – పాతదైనప్పటికీ ఎప్పుడూ కొత్తగా వుండేది – పురాణం.

పురాణాలు వ్యాసప్రోక్తాలు. అవి మనకు వేరు వేరు కథల ద్వారా నీతి బోధ చేస్తాయి. సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సత్ ప్రవర్తనకు ఉపకరించే మార్గదర్శక సూత్రాలను పేర్కొంటాయి. ఆత్మజ్ఞానాన్ని అందిస్తాయి.

సర్వజన శ్రేయస్సు కోసం ఉద్దేశింపబడిన వేదాలు అందరికీ అర్థం కాకుండా క్లిష్టంగా దురవగాహంగా వుండటం వల్ల ఆ వేదార్థాల్ని విపులీకరించడానికి పురాణాలు పుట్టాయి. అందుచేత పురాణాలు వేదాలను విస్తరించి చూపే దర్పణాల వంటివి. వేదాలలో 'సత్యం వద' అని వుంది. అంటే సత్యమునే పలుకుము అని అర్థం. కాని అది ఎప్పుడో కాని గుర్తుకు రాదు మనకు. హరిశ్చంద్రుని కథ చదివినప్పుడు మాత్రం సత్యవాక్పరిపాలన ఎంత విశిష్టమైనదో తెలిసివస్తుంది. బతికినంతకాలం మనమూ నిజమే చెప్పాలనిపిస్తుంది. అలాగే వేదాలలో 'పితృదేవోభవ' అని వుంది. తండ్రిని దేవునివలె పూజించుము అని అర్థం. రామాయణం చదివినప్పుడు ఈ సత్యం మనకు అవగతమవుతుంది. ఇలా వేదాలలో చెప్పిన సూత్రాలను, ఆదేశాలను పురాణకథల ద్వారా సులభంగా అర్థమయ్యేటట్లు చెప్పారు.

ఎప్పుడో జరిగిన గాథలను పురాణాల ద్వారా ఇప్పుడు చదవవలసిన అవసరమేమిటన్న వాదం ఒకటి వుంది. ఎందుకు చదవాలంటే, అవి మనలను

రుజుమార్గంలో నడిపిస్తాయి కనుక. మంచి పనులు చేసి లోకోపకారం కలిగించి తరించిన మహనీయుల జీవితాలను చదివి ఆకళింపు చేసుకుని సత్కర్మలు చేయడానికి మనమూ ముందడుగు వేస్తాం. చెడుపనులు చేసి పతనమైనవారి కథలు చదివి దుష్కర్మలకు దూరంగా వుంటాం.

పురాణాలు విష్ణు, దేవి, శివ మహాత్మ్యాలను చాటి చెబుతాయి. వీటిలో మాయలూ, మహత్యాలూ వుంటాయి. కొన్ని అభూతకల్పనల్లా వాస్తవాతీతంగా అనిపిస్తాయి. కాని మంచిమాట మనసులో నాటుకునేలా చెప్పడానికి ఉపయోగించిన పంచదారపూతలు మాత్రమే అవి. అందుకే పురాణాలు అర్థవాదాలు. ప్రధానంగా పురాణాలు 18 వున్నాయి. అవి బ్రహ్మ, పద్మ, విష్ణు, శివ, భాగవత, నారద, మార్కండేయ, అగ్ని, భవిష్య, బ్రహ్మ వైవర్త, లింగ, వరాహ, స్కాంద, వామన, కూర్మ, మత్స్య, గరుడ, బ్రహ్మాండ పురాణాలు. ఇవి గాక 18 ఉప పురాణాలు కూడా వున్నాయి.

సంస్కృత సాహిత్యంలో 18 సంఖ్య చాలా విశిష్టమైనది. మహాభారతంలో ప్రధాన పర్వాల సంఖ్య పద్దెనిమిది. శ్రీమద్భగవద్గీత అధ్యాయాలు పద్దెనిమిది. కురు పాండవ సైన్యాల అక్షౌహిణుల సంఖ్య పద్దెనిమిది. కురుక్షేత్ర సంగ్రామం జరిగిన రోజులు పద్దెనిమిది. భగవద్గీతలోని మొత్తం శ్లోకాల సంఖ్య పద్దెనిమిది వేలు. అలాగే అందరూ ఆమోదించిన పురాణాల సంఖ్య కూడా పద్దెనిమిదే.

పురాణాలన్నీ మనం ఆచరించాల్సిన ధర్మాలను కథారూపంగా వివరిస్తాయి. ధర్మాన్ని ఆచరిస్తే కలిగే ప్రయోజనాలను, ఆచరించకపోతే కలిగే అనర్థాలను తెలియచెబుతాయి. ప్రతి మనషి నిష్కామంగా స్వధర్మాచరణ చేయాలని బోధిస్తాయి.

రంగురంగుల పువ్వులచెండు పురాణ వాఙ్మయం. దండ వెనుక దాగిన దారం జాతి సంస్కృతి. తరం నుంచి తరానికి ఆ సుమసౌరభాన్ని అందిస్తూ, దారం అవిచ్ఛిన్నంగా సాగేటట్లు చేయడమే పురాణాల ప్రథమ కర్తవ్యం. ఆ కథల ధారకు దోసిలి పట్టే వినయపూర్వక ప్రయత్నం ఇది.

**ప్రయాగ రామకృష్ణ**

# కృతజ్ఞతలు

ఈ పుస్తకం ఇలా మీ చేతుల్లోకి రావడానికి సాయపడిన సన్మిత్రులు జె.వి. రావు గారికి, వై.యస్.ఆర్. వెంకటరావు గారికి, పుస్తకంలోని అవకతవకలను, అక్షర దోషాలను సరిచేసిన శ్రీమతి ఘంటశాల నిర్మలకు సర్వదా కృతజ్ఞతలు.

అట్టమీద కొలువుతీరిన బాపుబొమ్మ ఈ పుస్తకం విలువను పెంచింది. అందుకు బాపు గారికి భూయో భూయో నమామ్యహం.

పుస్తకానికి ఆశీఃపూర్వక శ్రీముఖం అందించిన పుష్పగిరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య శ్రీ విద్యానృసింహ భారతీ స్వామివారికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.

రచయిత

# గురుదక్షిణ

ద్వాపరయుగంలో ఆదిశేషుడు రోహిణి గర్భాన బలరాముడుగా అవతరిస్తే శ్రీమహావిష్ణువు దేవకి గర్భాన శ్రీకృష్ణుడుగా అవతరించాడు. బలరామకృష్ణులు వ్రేపల్లెలో నందుని ఇంట యశోదారోహిణుల దగ్గర గారాబంగా పెరుగుతూ వచ్చారు. గర్గ మహాముని వాళ్ళిద్దరికీ సకల విద్యలూ బోధించాడు. ఇద్దరూ ఆయన చెప్పింది చెప్పినట్లే అల్లుకుపోయేవారు. గర్గుని విద్యోపదేశం పూర్తయ్యాక యింకా ఎక్కువ జ్ఞానార్జన చేయాలన్న లక్ష్యంతో కాశీపట్టణానికి దగ్గరగా వున్న అవంతీనగరానికి బలరామకృష్ణులు వెళ్ళారు.

అవంతి చాలా సుందరనగరం. అందమైన కట్టడాలతో, చక్కని పూల తోటలతో, సరస్సులతో, ఫలవృక్షాలతో మనోహరంగా ఉంటుంది. ఆ నగరంలో 'సాందీపుడు' అనే సజ్జనుడు ఉన్నాడు. సకల విద్యాపారంగతుడాయన. అతిశయం లేనివాడు. గురుకులాశ్రమ ధర్మానుసారం శిష్యులకు చదువు చెబుతున్న బహుదొడ్డ మనిషి ఆయన.

బలరామకృష్ణులు సాందీపుని దగ్గరకు వెళ్ళి 'మహాత్మా! మాది వ్రేపల్లె. నందుని కుమారులం. మీ దగ్గర విద్య నేర్చుకోవాలని వచ్చాం. మమ్మల్ని బలరామకృష్ణులని అంటారు. మమ్మల్ని మీ శిష్యులుగా అంగీకరించి అనుగ్రహించండి' అని వినయంగా అర్థించారు.

సాందీపుడు రామకృష్ణులను తన ఇంట ఉంచుకుని విద్యాబోధన చేశాడు. అనతికాలంలోనే వాళ్ళిద్దరూ ఆయన దగ్గర వేదవేదాంగాలు, ఉపనిషత్తులు,

ధర్మశాస్త్రం, రాజనీతిశాస్త్రం నేర్చుకున్నారు. అన్నదమ్ముల మేధోకౌశలానికి సాందీపుడు ఆశ్చర్యపోయాడు.

గురువు ఎంత ఆదరంగా విద్యాబుద్ధులు నేర్పేవాడో గురుపత్ని అంత ఆప్యాయంగా శిష్యుల ఆలనాపాలనా చూసేది. ఆమెను తల్లికంటే మిన్నగా గౌరవించేవారు శిష్యులు.

విద్యాభ్యాసం పూర్తయింది. స్వస్థలానికి వెళ్ళవచ్చని ఆచార్యుని ఆనతి అయింది. బలరామకృష్ణులు నమస్కరించి 'గురుదేవా! గురుదక్షిణగా ఏమి సమర్పించమంటారో సెలవివ్వండి' అని వినమ్రంగా అడిగారు.

'నాయనాలారా! మీరు కారణజన్ములని మీ ముఖవర్చస్సుబట్టే తెలుస్తోంది. నాకు పేరాశలేమీలేవు. ఒకే ఒక కొడుకు వుండేవాడు నాకు. వాడు నా దగ్గరే చదువుకునేవాడు. ఒకరోజు మాఘశుద్ధ పూర్ణిమనాడు ప్రభాసతీర్థంలో స్నానం చేస్తూ నీళ్ళలో మునిగిపోయాడు. అంతే! మరి తేలలేదు. నేను, నా భార్య వాడికోసం ఎంతో చింతించాం. అయితే నేను కొంచెం వివేకం తెచ్చుకుని, నన్ను నేనే ఓదార్చుకుని 'పిచ్చిదానా! ఎందుకే ఏడుస్తావు. ఏ దేవుణ్ణి స్మరిస్తూ పవిత్రస్నానానికి వెళ్ళాడో ఆ దేవుడే వాణ్ణి రక్షిస్తాడు. కన్నీళ్ళు పెట్టుకోకు' అని ఓదార్చాను. ఇప్పుడు మిమ్మల్ని చూస్తుంటే వాడు గుర్తొచ్చాడు. మీరేమైనా చెయ్యగలిగితే నా బిడ్డను నాకిప్పించండి. అదే గురుదక్షిణ నాకు' అన్నాడు సాందీపుడు.

చిరునవ్వుతో బలరామకృష్ణులు గురువుకు నమస్కరించి రథమెక్కి సరస్వతీనది సముద్రంలో కలిసే ప్రాంతానికి వెళ్ళారు. దానికి ప్రభాస తీర్థమని పేరు. 'సాగరా! మా గురువుగారి కుమారుడు ఇక్కడ స్నానం చేస్తూ నీట మునిగిపోయాడట. వెంటనే మాకు అప్పగించు' అని ధీరగంభీర స్వరంతో అన్నారు అన్నదమ్ములిద్దరూ.



సముద్రుడు దివ్యరూపంలో బయటకు వచ్చి 'పుణ్యపురుషులారా! నాలో పంచజనుడు అనే రాక్షసుడు ఉన్నాడు. వాడు చేసిన అన్యాయం అది. మీరు నిరాటంకంగా లోపలికి వచ్చి వాణ్ణి పట్టుకోండి. త్రోవ యిస్తున్నాను' అన్నాడు.

ప్రభాసతీర్థం చీలి మార్గం కల్పించింది.

బలరామకృష్ణులు లోపలికి వెళ్ళి పంచజనుడ్ని పట్టుకుని నిలువునా చీల్చారు. వాడి పొట్టలో శంఖం వుంది. కృష్ణుడు ఆ శంఖం తీసుకుని అన్నగారితో సహా యమపురికి వెళ్ళాడు. పట్టణం పొలిమేరల్లోకి వెళ్ళాక కృష్ణుడు శంఖం పూరించాడు. యముడు గబగబ బయటకు వచ్చి, రామకృష్ణులను దివ్య పురుషులుగా గ్రహించి 'ఏమి ఆజ్ఞ?' అన్నాడు సవినయంగా తలవంచి. 'సాందీపుని కుమారుడ్ని మీ దూతలు తీసుకువచ్చారు. అనివార్యమైతే తప్ప అకాలమృత్యువు కూడదు. వెంటనే ఆ పిల్లవాణ్ణి మాకు అప్పగించు. మేము గురుదక్షిణగా ఆచార్యులకు ఆయన కుమారుడ్ని అందచెయ్యాలి' అన్నారు.

వెంటనే యమధర్మరాజు పిల్లవాడ్ని తెచ్చి అప్పగించాడు. అతన్ని తీసుకువెళ్ళి రామకృష్ణులు గురువుగారికి అందించారు. గురువుగారు, ఆయన భార్య అమితంగా సంతోషించి 'మీవల్ల మా వంశం నిలిచింది. మీకు మేలగుగాక! సౌజన్యవంతులైన చక్కని కన్నెల్ని మీరు పెళ్ళి చేసుకుని మీ ఇళ్ళు వేయి ఇళ్ళుగా సత్సంతానానికి తండ్రులై వర్ధిల్లండి' అని ప్రేమతో దీవించారు.

బలరామకృష్ణులు సంతోషంగా వ్రేపల్లె చేరారు.

'యమలోకానికి వెళ్ళి మళ్ళీ ఈ లోకానికి చెక్కుచెదరకుండా వచ్చిన వారెవరైనా ఉన్నారా?' అని దిలీపుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా వశిష్ఠుడు ఈ కథ చెప్పాడు.

(శ్రీ పద్మపురాణం)

# End of Preview.

# Rest of the book can be read @

**http://kinige.com/book/PuranaKathalu**

* * *